# 'గేట్‌వే ఆఫ్ ఈస్ట్ ఇండియా' అని పిలిచే ఓడరేవు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు
విన్‌విన్ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్.

ఏపీపీఎస్సీ
జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

1. దేశంలో నదీ ఆధార అంతర్జాతీయ ఓడరేవు ఏది?
   1) నవసేవ 2) కాండ్లా
   3) కొచ్చిన్ 4) కోల్‌కతా
2. ఓడరేవులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
   1) ట్యూటికోరిన్ – పశ్చిమ బెంగాల్
   2) కాండ్లా – గుజరాత్
   3) పారాదీప్ – ఒడిశా
   4) నవసేవ – మహారాష్ట్ర
3. కింది వాటిలో పాక్–పశ్చిమ జల రహదారి మార్గంలో ఉన్న ఓడరేవు ఏది?
   1) నవసేవ 2) ముంబై
   3) కొచ్చిన్ 4) కాండ్లా
4. ఎన్నోర్ ఓడరేవు ఏ రాష్ట్రంలో ఉంది?
   1) గుజరాత్ 2) మహారాష్ట్ర
   3) ఒడిశా 4) తమిళనాడు
5. దేశంలో అత్యంత సురక్షితమైన ఓడరేవు ఏది?
   1) కోల్‌కతా 2) విశాఖపట్నం
   3) ముంబై 4) చెన్నై
6. ఇండియన్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   1) న్యూఢిల్లీ 2) ముంబై
   3) నోయిడా 4) చెన్నై
7. దేశంలో నదుల ద్వారా అత్యధిక జల రవాణా కలిగిన రాష్ట్రం ఏది?
   1) ఉత్తరప్రదేశ్ 2) పశ్చిమ బెంగాల్
   3) కేరళ 4) గుజరాత్
8. దేశంలో N.W.-1 (జాతీయ జల రహదారి–1) ఏయే ప్రాంతాల మధ్య ఉంది?
   1) సాదియా – దుబ్రి
   2) కాకినాడ – పుదుచ్చేరి
   3) హాల్దియా – అలహాబాద్
   4) కొల్లం – కొత్తపురం
9. 'అరేబియా సముద్రపు రాణి' అని దేన్ని పిలుస్తారు?
   1) మార్మగోవా ఓడరేవు
   2) న్యూ మంగళూరు ఓడరేవు
   3) కొచ్చిన్ ఓడరేవు
   4) నవసేవ ఓడరేవు
10. దేశంలో అతి పురాతన కృత్రిమ ఓడరేవు ఏది?
   1) నవసేవ 2) చెన్నై
   3) ఎన్నోర్ 4) కాండ్లా
11. కింది వాటిలో విస్తీర్ణం, వాణిజ్యపరంగా అతిపెద్ద ఓడరేవు?
   1) చెన్నై 2) విశాఖపట్నం
   3) ముంబై 4) కోల్‌కతా
12. దేశంలో అతి పొడవైన జాతీయ జల రహదారి ఏది?
   1) N.W.-1 2) N.W.-2
   3) N.W.-3 4) N.W.-4
13. విశాఖపట్నం ఓడరేవుకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   1) దేశంలో అతిపెద్ద కన్వేయర్ బెల్ట్ ఉన్న ఓడరేవు
   2) దేశంలో అతి లోతైన అంతర్జాతీయ ఓడరేవు
   3) ఇది తూర్పు తీరంలోని సహజ ఓడరేవు
   4) పైవన్నీ సరైనవే
14. 'మజగావ్ డాక్ షిప్‌యార్డ్' ఎక్కడ ఉంది?
   1) కొచ్చి 2) ముంబై
   3) కోల్‌కతా 4) విశాఖపట్నం
15. గంగవరం ఓడరేవు ఏ రాష్ట్రంలో ఉంది?
   1) పశ్చిమ బెంగాల్
   2) గుజరాత్ 3) తమిళనాడు
   4) ఆంధ్రప్రదేశ్
16. కోల్‌కతా ఓడరేవుకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   1) దేశంలో పూడిక సమస్య ఎదుర్కొంటున్న ఓడరేవు
   2) ఇది హుగ్లీ నది ఒడ్డున ఉంది
   3) వాణిజ్యపరంగా తూర్పు తీరంలో అతి పెద్దది
   4) పైవన్నీ సరైనవే
17. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) గోవా షిప్‌యార్డ్ – వాస్కోడిగామా
   2) హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ – విశాఖపట్నం
   3) గార్డెన్ రిచ్ వర్క్‌షాప్ – చెన్నై
   4) కొచ్చిన్ షిప్‌యార్డ్ – కొచ్చిన్
18. 'నేషనల్ వాటర్‌వేస్ బిల్ – 2015'లో భాగంగా కేంద్రం కొత్తగా ఎన్ని అంతస్థలీయ జలమార్గాలను ప్రకటించింది?
   1) 95 2) 106
   3) 112 4) 115
19. సూయజ్ కాలువను తెరవడంతో దేశంలోని ఏ ఓడరేవు ప్రాముఖ్యత పెరిగింది?
   1) కాండ్లా 2) కోల్‌కతా
   3) ముంబై 4) విశాఖపట్నం
20. 'జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు' అని దేన్ని పిలుస్తారు?
   1) ముంబై 2) కాండ్లా
   3) విశాఖపట్నం 4) నవసేవ
21. ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయడానికి నిర్మించిన ఓడరేవు ఏది?
   1) మార్మగోవా 2) ట్యూటికోరిన్
   3) నవసేవ 4) కొచ్చిన్
22. న్యూ మంగళూరు ఓడరేవు ఏ నది ఒడ్డున ఉంది?
   1) జువారి 2) కావేరి
   3) గురుపూర్ 4) శరావతి
23. ముంబై ఓడరేవు రద్దీ తగ్గించడానికి ఏ ఓడరేవును అభివృద్ధి చేశారు?
   1) మార్మగోవా 2) న్యూ మంగళూరు
   3) నవసేవ 4) కాండ్లా
24. దేశంలో మొదటి కార్పొరేట్ ఓడరేవు ఏది?
   1) ట్యూటికోరిన్ 2) కొచ్చిన్
   3) న్యూ మంగళూరు
   4) ఎన్నోర్
25. విస్తీర్ణపరంగా భారత్‌లో రెండో అతిపెద్ద ఓడరేవు ఏది?
   1) విశాఖపట్నం 2) చెన్నై
   3) కోల్‌కతా 4) కాండ్లా
26. చెన్నై ఓడరేవుకు ఉత్తర, దక్షిణాలుగా ఉన్న అంతర్జాతీయ ఓడరేవులు ఏవి?
   1) ఎన్నోర్, కొచ్చిన్
   2) పారాదీప్, ట్యూటికోరిన్
   3) ఎన్నోర్, ట్యూటికోరిన్
   4) పారాదీప్, కొచ్చిన్
27. తూర్పు తీరంలో విస్తీర్ణపరంగా అతిపెద్ద ఓడరేవు ఏది?
   1) కోల్‌కతా 2) పారాదీప్
   3) విశాఖపట్నం 4) చెన్నై
28. కింది వాటిలో 'ముత్యాల పరిశ్రమ' ఆధారంగా నిర్మించిన ఓడరేవు ఏది?
   1) ఎన్నోర్ 2) ట్యూటికోరిన్
   3) మార్మగోవా 4) కొచ్చిన్
29. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి ఓడరేవు ఏది?
   1) ముంబై 2) చెన్నై
   3) కాండ్లా 4) కోల్‌కతా
30. అంతర్జాతీయ ఓడరేవులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?
   1) మహారాష్ట్ర 2) కర్ణాటక
   3) పశ్చిమ బెంగాల్ 4) తమిళనాడు
31. 'సేతు సముద్రం కెనాల్ ప్రాజెక్ట్' కింది వాటిలో వేటిని కలుపుతుంది?
   1) గల్ఫ్ ఆఫ్ కచ్, పాక్ జలసంధి
   2) గల్ఫ్ ఆఫ్ మన్నార్, పాక్ జల సంధి
   3) గల్ఫ్ ఆఫ్ కచ్, గల్ఫ్ ఆఫ్ మన్నార్
   4) గల్ఫ్ ఆఫ్ మన్నార్, న్యూమూర్ దీవులు
32. ఆసియా ఖండంలోనే తొలి 'గ్రీన్ ఫీల్డ్ ఓడరేవు' ఏది?
   1) ఎన్నోర్ 2) ట్యూటికోరిన్
   3) కృష్ణపట్నం 4) గంగవరం
33. ప్రస్తుతం మన దేశంలో అంతర్జాతీయ స్థాయి పొందిన ఓడరేవులు ఎన్ని?
   1) 13 2) 15
   3) 17 4) 21
34. కింది వాటిలో తూర్పు తీరంలో లేని ఓడరేవు ఏది?
   1) పారాదీప్ 2) ఎన్నోర్
   3) ట్యూటికోరిన్ 4) పోర్ట్‌బ్లెయిర్
35. దేశంలో ఓడరేవులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?
   1) మహారాష్ట్ర 2) తమిళనాడు
   3) ఆంధ్రప్రదేశ్ 4) కేరళ
36. జతపరచండి.
   అంతర్జాతీయ విమానాశ్రయం
   i) వి.డి. సావర్కర్
   ii) సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్
   iii) నేతాజీ సుభాష్ చంద్రబోస్
   iv) లోకప్రియ గోపినాథ్ బార్డొలి
   ప్రాంతం
   a) అహ్మదాబాద్ b) గువాహటి
   c) పోర్ట్‌బ్లెయిర్ d) కోల్‌కతా
   1) i-b, ii-d, iii-a, iv-c
   2) i-b, ii-a, iii-c, iv-d
   3) i-c, ii-a, iii-d, iv-b
   4) i-b, ii-d, iii-c, iv-a
37. తులిహల్ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది?
   1) గువాహటి 2) అమృత్‌సర్
   3) ఇంఫాల్ 4) భువనేశ్వర్
38. ఇందిరాగాంధీ (పాలెం) అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది?
   1) హైదరాబాద్ 2) న్యూఢిల్లీ
   3) ముంబై 4) వారణాసి
39. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది?
   1) పుణె 2) ముంబై
   3) పనాజి 4) నాగపూర్
40. 'కామరాజ్ నాడార్ ఓడరేవు' అని దేన్ని పిలుస్తారు?
   1) నవసేవ 2) కోల్‌కతా
   3) ఎన్నోర్ 4) ట్యూటికోరిన్
41. 'గేట్‌వే ఆఫ్ ఈస్ట్ ఇండియా' అని ఏ ఓడరేవును పేర్కొంటారు?
   1) పారాదీప్ 2) విశాఖపట్నం
   3) చెన్నై 4) కోల్‌కతా
42. N.W.-2 (జాతీయ జల రహదారి–2)ని ఏ నదిపై ప్రకటించారు?
   1) గంగా 2) గోదావరి
   3) బ్రహ్మపుత్ర 4) నర్మద
43. N.W.-1 ఏయే రాష్ట్రాల మీదుగా పోతుంది?
   1) పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బిహార్
   2) బిహార్, మధ్యప్రదేశ్, హరియాణా
   3) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్
   4) పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తరప్రదేశ్
44. 1911లో దేశంలో తొలి విమానం ఏ రెండు ప్రాంతాల మధ్య నడిపారు?
   1) కరాచీ – అలహాబాద్
   2) అలహాబాద్ – నాయిని
   3) నాయిని – కోల్‌కతా
   4) కోల్‌కతా – ముంబై
45. కచ్ సింధూశాఖలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఓడరేవు ఏది?
   1) కాండ్లా 2) ఎన్నోర్
   3) పారాదీప్ 4) ట్యూటికోరిన్
46. N.W.-3ని ఏ రాష్ట్రంలో ప్రకటించారు?
   1) అసోం 2) కేరళ
   3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా
47. N.W.-6 ఏయే ప్రాంతాల మధ్య ప్రకటించారు?
   1) చార్‌భాటియా – ధర్మా
   2) వజీరాబాద్ – విజయవాడ
   3) కాకినాడ – పుదుచ్చేరి
   4) లకీంపూర్ – బాంగ
48. N.W.-4ను ఏ రాష్ట్రాల్లో ప్రకటించారు?
   1) ఒడిశా 2) అసోం
   3) కేరళ, కర్ణాటక
   4) ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి
49. N.W.-5ను ఏ రాష్ట్రంలో ప్రకటించారు?
   1) ఒడిశా 2) అసోం
   3) పశ్చిమ బెంగాల్ 4) గోవా
50. N.W.-5ను ఏయే నదుల డెల్టా వ్యవస్థలో ప్రకటించారు?
   1) దామోదర్, హుగ్లీ
   2) మహానది, గోదావరి
   3) బ్రాహ్మణి, మహానది
   4) గోదావరి, వంశధార
51. N.W.-6ను ఏ నదీవ్యవస్థపై ప్రకటించారు?
   1) బ్రహ్మపుత్ర 2) గంగా
   3) బారకార్ 4) తపతి
52. యుద్ధ నౌకలు, జలాంతర్గాములను తయారు చేసే నౌకా నిర్మాణ కేంద్రం ఎక్కడ ఉంది?
   1) హిందుస్థాన్ షిప్‌యార్డ్
   2) మజగావ్ డాక్ షిప్‌యార్డ్
   3) గార్డెన్ రిచ్ వర్క్ షాప్
   4) కొచ్చిన్ షిప్‌యార్డ్
53. ఏ నౌకా నిర్మాణ కేంద్రంలో లాంచీలను తయారు చేస్తారు?
   1) కొచ్చిన్ షిప్‌యార్డ్
   2) హిందుస్థాన్ షిప్‌యార్డ్
   3) గోవా షిప్‌యార్డ్
   4) గార్డెన్ రిచ్ వర్క్‌షాప్
54. యుద్ధ నౌకల రిపేరింగ్ (సర్వీసింగ్) జరిగే కేంద్రం ఏది?
   1) హిందుస్థాన్ షిప్‌యార్డ్
   2) మజగావ్ డాక్ షిప్‌యార్డ్
   3) కొచ్చిన్ షిప్‌యార్డ్
   4) గార్డెన్ రిచ్ వర్క్‌షాప్
55. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) అన్నాదురై అంతర్జాతీయ విమానాశ్రయం – చెన్నై
   2) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం – ముంబై
   3) సంగనేశ్వర్ అంతర్జాతీయ విమానాశ్రయం – మంగళూరు
   4) గురురాందాస్ అంతర్జాతీయ విమానాశ్రయం – అమృత్‌సర్

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 3 | 4) 4 | 5) 2 |
| 6) 3 | 7) 2 | 8) 3 | 9) 3 | 10) 2 |
| 11) 3 | 12) 1 | 13) 4 | 14) 2 | 15) 4 |
| 16) 4 | 17) 3 | 18) 2 | 19) 3 | 20) 4 |
| 21) 1 | 22) 3 | 23) 3 | 24) 4 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 2 | 29) 3 | 30) 4 |
| 31) 2 | 32) 3 | 33) 1 | 34) 4 | 35) 1 |
| 36) 3 | 37) 3 | 38) 2 | 39) 4 | 40) 3 |
| 41) 4 | 42) 3 | 43) 4 | 44) 2 | 45) 1 |
| 46) 2 | 47) 4 | 48) 4 | 49) 1 | 50) 3 |
| 51) 3 | 52) 2 | 53) 3 | 54) 4 | 55) 3 |

BSNL JAO Exam
సాక్షి SAKSHI EDUCATION
Study Material
● Bitbanks ● Practice Tests
● Previous Solved Papers
www.sakshieducation.com